RNI NO.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 77 | పేజీలు : 08 | బుధవారం | 25-03-2026 | వెల :4/-

PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.

## కేంద్రం నిధులపై సభలో

# బీజేపీ,కాంగ్రెస్ మాటల యుద్ధం



బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో వాదనలు

బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు సీతక్క కౌంటర్

ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదన్న మంత్రి

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం సాగింది. బడ్జెట్ పై చర్చ సమయంలో ఆరు గ్యారంటీల అమలు, వికలాంగులు వితంతుల పెన్షన్ పెంపు విషయంలో మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రప్రభుత్వాన్ని మంత్రులు బద్నాం చేస్తున్నారని, రాష్ట్రానికి కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో దానిపై చర్చకు సిద్ధమంటూ సవాల్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తున్నారని, వాటికి సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి సరికాదని విమర్శించారు.వెంటనే స్పందించిన పంచాయితీరాజ్



పాక్ న్యాయమూర్తులు

## ఆత్మగౌరవాన్ని

# అమ్ముకున్నారు

నన్ను లొంగదీసుకోలేక నా భార్యను వేధిస్తున్నారని ఇమ్రాన్ ఆరోపణ

బుష్రా బీబీని ఒంటరిగా నిర్బంధించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారన్న ఇమ్రాన్

నిన్న ఇమ్రాన్ ఖాన్‌కు కంటికి మూడోసారి వైద్య చికిత్స

కుటుంబ సభ్యులు, వ్యక్తిగత వైద్యుల సమక్షంలోనే చికిత్స జరగాలని పీటీఐ డిమాండ్

హైదరాబాద్ పల్స్,డెస్క్

పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ తన భార్య బుష్రా బీబీకి జైలులో అమానవీయ పరిస్థితులు



2

## మళ్లీ అవే అబద్ధాలు

# చెబుతున్నారు

మల్లారెడ్డి నిజాలు మాట్లాడుతారనుకుంటే మళ్లీ అవే అబద్ధాలు చెబుతున్నారు: శ్రీధర్ బాబు కౌంటర్

మల్లారెడ్డి చెప్పిన సమస్యను దృష్టిలో ఉంచుకుంటామన్న శ్రీధర్ బాబు

ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని పరిశీలిస్తామని హామీ

నగరం నలుమూలలా డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తామన్న మంత్రి

## వారి ఖాతాలో

# వేసుకుంటున్నారు

బీఆర్ఎస్ విద్యార్థి నేతల అరెస్ట్‌పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

2 లక్షల ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ హామీ ఏమైందని ప్రశ్న

ప్రశ్నించిన గొంతుకలపై నిర్బంధం ఎమర్జెన్సీని తలపిస్తోందని విమర్శ

గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై సీఎం స్పందించకపోవడం దారుణమని ఆగ్రహం

2



## మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం

: సీఎం చంద్రబాబు 2

## భరించలేకపోతున్నానంటూ

# ఆవేదన!

అసెంబ్లీలో మల్లారెడ్డి మార్క్ ప్రసంగం..

డంపింగ్ యార్డ్ వాసన భరించలేకపోతున్నానంటూ ఆవేదన!

నగరంలోని చెత్త అంతా తన నియోజకవర్గంలోనే పడుతోందన్న మల్లారెడ్డి

మేడ్చల్ ఎమ్మెల్యేగా ఎందుకున్నానా అని బాధపడుతున్నానని వ్యాఖ్య

చెత్త గుట్టల వల్ల ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన

నియోజకవర్గంలో డ్రైనేజీలు, రోడ్లు సరిగా లేవన్న మల్లారెడ్డి

మేడ్చల్ మీద కనికరం చూపించాలంటూ మంత్రి శ్రీధర్ బాబుకు విన్నపం

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ వేదికగా మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. తన నియోజకవర్గ సమస్యల గురించి ఆయన మాట్లాడుతూ... జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ దుస్థితిని వివరిస్తూ చేసిన



2

## మతం మారితే

# ఎస్సీ, ఎస్టీ హోదా రద్దు..

సుప్రీంకోర్టు కీలక తీర్పు

ఇతర మతాల్లోకి మారిన వారికి రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించవని స్పష్టీకరణ

ఎస్సీ హోదా హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకే పరిమితమని వెల్లడి

మత మార్పిడి చేసుకున్న వారు ఇకపై జనరల్ కేటగిరీ కిందకే వస్తారని తీర్పు

## కొండంత రాగం

# కూసింత పాట

కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుగా ఈ జాబ్ క్యాలెండర్ ఉంది: షర్మిల

ఉగాది జాబ్ క్యాలెండర్‌పై షర్మిల తీవ్ర విమర్శలు

1.80 లక్షల ఖాళీలుంటే 10 వేల పోస్టులేనా అని ప్రశ్న

ఉద్యోగాల భర్తీపై సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

హైదరాబాద్ పల్స్,ఏపీ

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు



# పశ్చిమాసియా పరిస్థితులు..

రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రకటన

పశ్చిమాసియా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామన్న మోదీ

ముడి చమురు, గ్యాస్, ఎరువులకు ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకున్నట్లు వెల్లడి

హర్మూజ్ మీదుగా భారత్ చమురు నౌకలు వస్తున్నాయన్న మోదీ



హైదరాబాద్ పల్స్,డెస్క్

పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆయా దేశాల్లో చిక్కుకున్న మనవారిని సురక్షితంగా తీసుకువచ్చామని తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ, పశ్చిమాసియా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని అన్నారు.అక్కడ యుద్ధం జరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక సమస్యలు వస్తున్నాయని, ఇంధన





2

## ట్రంప్ కు కూడా

# అవగాహన ఉంది

ప్రధాని మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు

దేశ విదేశాంగ విధానం వ్యక్తిగత ప్రయోజనాలకు పరిమితమైందని విమర్శ

అమెరికా, ఇజ్రాయెల్ చెప్పినట్లే మోదీ నడుచుకుంటారని వ్యాఖ్య

త్వరలో నిత్యావసరాలపై భారం పడుతుందని హెచ్చరిక

అఖిలపక్ష సమావేశానికి హాజరు కాలేనని స్పష్టం

## కొండంత రాగం
# కూసింత పాట

మొదటి పేజీ రువాయి

గుప్పించారు. కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుగా ఈ క్యాలెండర్ ఉందని, ఇది యువతను మోసం చేయడమేనని ఆమె ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను నిరాశపరిచారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 1.80 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే, కేవలం 10 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం యువతకు అన్యాయం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్ చూసి అంతా తుస్సుమనిపించిందని వ్యాఖ్యానించారు.ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని ఉద్యోగాల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. వాస్తవ ఖాళీలు ఎన్ని, వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారో స్పష్టత ఇవ్వాలని కోరారు. దీంతోపాటు, గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని కూడా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ట్రంప్ కు కూడా
# అవగాహన ఉంది

మొదటి పేజీ రువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా బలహీనపడిందని, జాతీయ ప్రయోజనాలకు బదులుగా అది ప్రధాని "వ్యక్తిగత విదేశాంగ విధానం"గా మారిపోయిందని ఆయన ఆరోపించారు. మంగళవారం నాడు పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు."ప్రధాని రాజీపడితే, మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్లే. ఈ విషయం అందరికీ స్పష్టంగా కనిపిస్తోంది" అని రాహుల్ అన్నారు. ప్రధాని మోదీ నిర్ణయాధికారంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వంటి ప్రపంచ నాయకులకు కూడా అవగాహన ఉందని ఆయన ఎద్దేవా చేశారు. పార్లమెంటులో ప్రధాని చేసిన ప్రసంగం అసంబద్ధంగా ఉందని, దేశ ప్రధాని హోదాకు తగ్గట్లుగా అది లేదని విమర్శించారు.ప్రభుత్వ విధానాల వల్ల రాబోయే రోజుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనున్నారని రాహుల్ హెచ్చరించారు. "ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఎల్‌పీజీ, పెట్రోల్, ఎరువులు.. ఇలా అన్నింటి ధరలు పెరిగి ప్రజలు నష్టపోతారు" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేస్తూ, ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొన్నారో వారు మర్చిపోయారని విమర్శించారు.బుధవారం జరగనున్న అఖిలపక్ష సమావేశాన్ని స్వాగతించినప్పటికీ, కేరళలో ముందే ఖరారైన కార్యక్రమం ఉన్నందున తాను హాజరు కాలేనని రాహుల్ స్పష్టం చేశారు. "అమెరికా, ఇజ్రాయెల్ ఏం చెబితే ప్రధాని మోదీ అదే చేస్తారని నేను రాసివ్వగలను. ఆయన ఎప్పటికీ భారత ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోలేరు" అని రాహుల్ గాంధీ తీవ్రంగా ఆరోపించారు. ఇదే విషయాన్ని ఆయన తన 'ఎక్స్' ఖాతాలో కూడా పోస్ట్ చేశారు.

# పశ్చిమాసియా పరిస్థితులు..

మొదటి పేజీ రువాయి

సంక్షోభానికి దారితీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. మన దేశంలో ముడి చమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం మనకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపారు. మరోవైపు, హర్మూజ్ జలసంధి మీదుగా భారత చమురు నౌకలు వస్తున్నాయని వెల్లడించారు.ఆ నౌకలు సురక్షితంగా మన పోర్టులకు చేరేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా అక్కడి నుంచి 3.54 లక్షల మంది భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చామని అన్నారు. ఈ దాడుల్లో కొంతమంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారని సభకు తెలిపారు. గల్ఫ్ దేశాలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. సమస్యలకు చర్చలు, సంప్రదింపులే ఏకైక పరిష్కారమని ప్రధాని మోదీ అన్నారు.

## మళ్లీ అవే అబద్ధాలు
# చెబుతున్నారు

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్‌లోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. మల్లారెడ్డి నిజాలు మాట్లాడుతారనుకుంటే, మళ్లీ అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు అన్నీ చేశామని చెప్పారని, ఇప్పుడు మళ్లీ సమస్యలను లేవనెత్తుతున్నారని విమర్శించారు.మల్లారెడ్డి చెప్పిన సమస్యను దృష్టిలో ఉంచుకుని, డంపింగ్ యార్డుకు ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. నగరంలో నలుమూలలా డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తామని అన్నారు.ఎమ్మెల్యే మల్లారెడ్డి జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు సంబంధించి కొన్ని వాస్తవాలు చెప్పారని అన్నారు. కానీ ఆయన ముందు, వెనుక, పక్కన కూర్చున్న వారి ప్రభావంతో నిజాలు చెప్పడానికి బదులు సైడ్ ట్రాక్ అయ్యారని అన్నారు. డంపింగ్ కోసం నగరం చుట్టుపక్కల మరో మూడు ప్రాంతాలను ఎంపిక చేయాలనుకుంటున్నామని అన్నారు.

## భరించలేకపోతున్నానంటూ
# ఆవేదన!

మొదటి పేజీ రువాయి

వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. నగరం నలుమూలల నుంచి వచ్చే చెత్త అంతా తన నియోజకవర్గంలోనే పడుతోందని, ఆ వాసన భరించలేక "నేను ఎందుకు మేడ్చల్ ఎమ్మెల్యేగా ఉన్నానా?" అని బాధపడుతున్నానని ఆయన వ్యాఖ్యానించారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డును 'స్పెషల్ కేటగిరి' కింద అభివృద్ధి చేయాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు. అక్కడ పేరుకుపోయిన చెత్త గుట్టల వల్ల స్థానిక ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా ఉన్న మేడ్చల్‌ను ముక్కలు ముక్కలు చేశారని అన్నారు. 61 గ్రామాలు, మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో కలిపేసి కేవలం 16 వార్డులుగా మార్చడం వల్ల అభివృద్ధి కుంటుపడిందని, కనీసం డ్రైనేజీలు, రోడ్లు కూడా సరిగ్గా లేవని మండిపడ్డారు.జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబును ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ... "శ్రీధరన్న.. జర నన్ను పగబట్టకే.. మా జిల్లా ఇంచార్జ్ మంత్రివి నువ్వే, మా మేడ్చల్ మీద కొంచెం కనికరం చూపించు" అంటూ తనదైన శైలిలో వేడుకున్నారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి జీహెచ్ఎంసీ నుంచి ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నవించారు. విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## పాక్ న్యాయమూర్తులు
## ఆత్మగౌరవాన్ని
# అమ్ముకున్నారు

మొదటి పేజీ రువాయి

ఎదురవుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తనను మానసికంగా దెబ్బతీయడానికే ప్రభుత్వం ఆమెను లక్ష్యంగా చేసుకుని బ్లాక్‌మెయిల్ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ నెల 21న తన తండ్రితో మాట్లాడినట్లు ఇమ్రాన్ కుమారుడు కాసిం ఖాన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా వెల్లడిస్తూ, ఆయన సందేశాన్ని పంచుకున్నారు."ఈ దేశంలోని న్యాయమూర్తులు సిగ్గుతో తలదించుకోవాలి. మేం పదేపదే న్యాయస్థానాన్ని ఆశ్రయించినా, వారు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నారు. నన్ను మానసికంగా విచ్ఛిన్నం చేయలేరని వారికి తెలుసు. అందుకే ఇప్పుడు నా భార్యను లక్ష్యంగా చేసుకున్నారు. నన్ను బ్లాక్‌మెయిల్ చేయడానికి బుష్రా బీబీకి ఇలాంటి అమానవీయ చికిత్స అందించడాన్ని ఎలా అనుమతిస్తున్నారు? ఆమె రోజులో 24 గంటలు ఒంటరిగానే గడుపుతోంది. వారానికి కేవలం 30 నిమిషాలు నాతో మాట్లాడే అవకాశం ఉన్నా, దాన్ని కూడా తరచూ నిరాకరిస్తున్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులను హింసించడం ఇస్లాంకు విరుద్ధం" అని ఇమ్రాన్ ఖాన్ తన సందేశంలో పేర్కొన్నారు. సమాజంలో న్యాయం అందించాల్సిన బాధ్యత న్యాయమూర్తులదేనని, వారు సిగ్గుపడాలని ఆయన వ్యాఖ్యానించారు.ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్, బుష్రా బీబీ 2023 ఆగస్టు నుంచి రావల్పిండిలోని అధిక భద్రత ఉండే ఆదియాలా జైలులో నిర్బంధంలో ఉన్నారు.

**కంటి చికిత్సపై కొనసాగుతున్న వివాదం**

ఇదిలా ఉంటే... సోమవారం ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పీఐఎంఎస్) ఆసుపత్రిలో కంటికి మూడోసారి వైద్య చికిత్స అందించారు. ఆయన కుటుంబ సభ్యులు లేదా వ్యక్తిగత వైద్యులు లేకుండా చికిత్స జరపడంపై పీటీఐ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇమ్రాన్ కుడి కంటిలోని సెంట్రల్ రెటీనా వెయిన్ అక్లూజన్ సమస్యకు యాంటీ-వీఈజీఎఫ్ ఇంట్రావిట్రియల్ ఇంజెక్షన్ మూడో డోసు ఇచ్చినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఇంజెక్షన్ అనంతరం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని నిర్ధారించుకున్న తర్వాత తిరిగి ఆదియాలా జైలుకు తరలించినట్లు సీనియర్ వైద్యుడు తెలిపారు.అయితే, ఈ చికిత్సను తమ వ్యక్తిగత వైద్యులు, కుటుంబ సభ్యుల సమక్షంలోనే నిర్వహించాలనే తమ డిమాండ్‌కు కట్టుబడి ఉన్నామని పీటీఐ ఇన్ఫర్మేషన్ సెక్రటరీ షేక్ వకాస్ అక్రమ్ స్పష్టం చేశారు. "ఇమ్రాన్ ఖాన్‌ను షిఫా ఇంటర్నేషనల్ ఆసుపత్రికి తరలించి, అక్కడ సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించాలని మేం డిమాండ్ చేస్తున్నాం" అని ఆయన అన్నారు. ఇమ్రాన్ కంటి సమస్య జనవరిలో బయటపడగా, ప్రభుత్వం ఆయన ఆరోగ్య విషయంలో పారదర్శకంగా వ్యవహరించడం లేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం ఈ ఆరోపణలను ఖండిస్తోంది.

## కేంద్రం నిధులపై సభలో
# బీజేపీ,కాంగ్రెస్ మాటల యుద్ధం

మొదటి పేజీ రువాయి

శాఖ మంత్రి సీతక్క బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న బీజేపీ గత పది సంవత్సరాలుగా వికలాంగులు, వితంతుల పెన్షన్లు పెంచలేదని ఎదురుదాడికి దిగిన సీతక్క, కేంద్రం చేసిన నల్ల చట్టాలపై రాహుల్ గాంధీ పోరాటంతో వెనక్కి తీసుకున్నారని ఎద్దేవా చేశారు. 16 లక్షల కోట్ల బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ చేశారు కానీ, రైతు రుణమాఫీ చేయలేదని సీతక్క విమర్శలు గుప్పించారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కానీ తాము రూ.58 వేల కోట్ల బ్యాంకింగ్ రుణాలు ఇచ్చామని మంత్రి వివరించారు. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం నిధులు అధికంగా వెచ్చిస్తున్నామని వెల్లడించారు. కేంద్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు రాష్ట్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా అని సూటిగా ప్రశ్నించారు.తాము ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్, నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని మంత్రి వివరించారు. బీజేపీ నేతల ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదన్నారు. రైతులకు ప్రతి నెల పెన్షన్ ఇస్తామని బీజేపీ ఇచ్చిన హామీ ఏమైందని ఆమె ప్రశ్నించారు. విదేశాల నుంచి నల్లధనం తెచ్చి అందరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని, లీటర్ పెట్రోల్ రూ.50కే ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే ధరలను ఇష్టారాజ్యంగా పెంచారని మండిపడ్డారు. తెలంగాణ నుంచి పన్నులు కావాలి కానీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు పట్టవా అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రభుత్వ ఆర్థిక చేయూతతో నాలుగు లక్షల 70 వేల మంది మహిళలు వ్యాపారాలను ప్రారంభించారని వివరించారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేస్తామని సంకల్పంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

# మతం మారితే ఎస్సీ, ఎస్టీ హోదా రద్దు..

మొదటి పేజీ రువాయి

షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ) లేదా షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) చెందిన వారు క్రైస్తవం, ఇస్లాం వంటి ఇతర మతాల్లోకి మారితే, వారికి రాజ్యాంగబద్ధంగా లభించే కుల హోదా, రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించవని సుప్రీంకోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. మత మార్పిడి తర్వాత కూడా పాత కుల హోదాను కొనసాగించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది.రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎస్సీ హోదా అనేది కేవలం హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలకు చెందిన వారికే వర్తిస్తుందని ధర్మాసనం గుర్తు చేసింది. చారిత్రకంగా ఎదుర్కొన్న సామాజిక వెనుకబాటుతనం, అంటరానితనం వంటి తీవ్రమైన వివక్ష ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఒక వ్యక్తి వేరే మతంలోకి మారినప్పుడు, అతను ఆ మతంలోని సామాజిక నిర్మాణంలోకి వెళతాడని, పాత కులంతో ముడిపడిన వివక్షకు గురయ్యే అవకాశం ఉండదని కోర్టు అభిప్రాయపడింది.ఈ తీర్పు నేపథ్యంలో, ఇకపై మత మార్పిడి చేసుకున్న ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో జనరల్ కేటగిరీ కిందనే పరిగణించబడతారు. వారికి ప్రత్యేక రిజర్వేషన్ ప్రయోజనాలు లభించవు. చట్ట ప్రకారం మతం మారడం అంటే, ఆ వ్యక్తి తన పూర్వపు కుల మూలాలను వదులుకున్నట్లేనని కోర్టు తేల్చి చెప్పింది.ఈ తీర్పు రిజర్వేషన్ల అమలుపై భవిష్యత్తులో గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనివల్ల రిజర్వేషన్ల దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని కొందరు భావిస్తుండగా, మతం మారినంత మాత్రాన వ్యక్తుల ఆర్థిక, సామాజిక స్థితిగతుల్లో మార్పు రాదని, వారికి రిజర్వేషన్లు కొనసాగించాలనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

# వారి ఖాతాలో వేసుకుంటున్నారు

మొదటి పేజీ రువాయి

బీఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గులేకుండా తమ ఖాతాలో వేసుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక దానికి పాతరేశారని మండిపడ్డారు. తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నయవంచన చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందన్న డిమాండ్లతో అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీఆర్ఎస్ విద్యార్థి నేతలను అరెస్టు చేయడం దుర్మార్గమని కేటీఆర్ అన్నారు. బడ్జెట్ సమావేశాల సమయంలోనైనా నిధులు విడుదల చేయాల్సిందిపోయి, ప్రశ్నించిన గొంతుకలపై ఉక్కుపాదం మోపడం రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణాన్ని తలపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీల అమలు కోసం విద్యార్థులు అసెంబ్లీని ముట్టడించాల్సిన దుస్థితిని కల్పించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలని హితవు పలికారు.విద్యాశాఖ మంత్రిగా కూడా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యం వల్లే రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పేద విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో 127 మంది విద్యార్థులు మరణించినా ముఖ్యమంత్రిలో కనీస చలనం లేదని, ఇప్పటివరకు దానిపై స్పందించకపోవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి బకాయిపడ్డ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాటను మూడేళ్లు కావస్తున్న నేపథ్యంలోనైనా నిలబెట్టుకోవాలని సూచించారు. అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్వి నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం

మొదటి పేజీ రువాయి



ఏపీలో ప్రతిష్ఠాత్మకమైన ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు నిన్న అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద శంకుస్థాపన జరగడం తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు నేడు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఓ దిక్సూచి అని అభివర్ణించారు. డబుల్ ఇంజన్ సర్కారుతోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ సాధ్యమైందంటూ ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు."మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం. ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రతీ రంగంలో, ప్రతీ ప్రాంతంలో మార్పు తెచ్చి చూపిస్తున్నాం. ఉత్తరాంధ్రలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ రాకతో గొప్ప ముందడుగు వేశాం. 21 నెలల క్రితం కబ్జాలు, కూల్చివేతలు, కేసులతో అభద్రత, భయం, మానసిక క్షోభతో అల్లాడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో... నేడు అభివృద్ధి, అవకాశాలు, ఆకాంక్షలతో అన్ని చోట్లా ఆనందాన్ని, భవిష్యత్ పై భరోసాను తీసుకువచ్చాం. ఆంధ్రుల హక్కు అని పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ మన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిస్తే... ఇప్పుడు అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు అవుతున్న ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా పరిశ్రమ ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు నూతన దిక్సూచి అవుతుంది. రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏర్పాటు అవుతున్న ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్రను ఉక్కు ఆంధ్రాగా మారుస్తుంది. ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో ఉక్కు రంగంలో ఏపీ దేశంలో అత్యున్నత స్థానానికి చేరుకుంటుంది. గౌరవ ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లనే 21 నెలల్లో ఇంత పెద్ద ప్లాంట్‌ను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. ప్లాంట్‌కు అవసరమైన ముడి ఖనిజం సరఫరా నుంచి అనుమతుల వరకు కేంద్రం వేగవంతమైన, సానుకూల నిర్ణయాలతో ప్రతి దశలోనూ ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది. డబుల్ ఇంజన్ సర్కారు ప్రగతిశీల నిర్ణయాల వల్లనే ఈ ప్రాంతంలో ఒక స్టీల్ సిటీ నిర్మితమవుతోంది. యువతకు లక్షల సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయి. వచ్చే మూడేళ్లలోనే ఈ ప్రాంతంలో అన్ని రంగాల్లో, అన్ని విధాలా అభివృద్ధి ఫలాలు అందుతాయి. భారతదేశంలోనే అతి పెద్ద స్టీల్ ప్లాంట్‌కు అడుగులు పడిన సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు" అంటూ సీఎం చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు

# గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**మనూరు ఎస్సై కోటేశ్వరరావు**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, నారాయణఖేడ్ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో మానూర్ ఎస్సై కోటేశ్వరరావు ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు పోలీసులు ద్విచక్ర వాహనంపై హెల్మెట్లు ధరించి గ్రామ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గస్తీ నిర్వహించారు. ప్రధాన రహదారులు, కాలనీలు, చెరువు పరిసరాలు వంటి ప్రాంతాలను పరిశీలిస్తూ ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు ఉన్నాయా అని గమనించారు. ఈ గస్తీ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భద్రతా భావం పెరగడంతో పాటు, నేరాలకు పాల్పడే వారిలో భయం నెలకొంటుంది. హెల్మెట్ వినియోగంపై కూడా అవగాహన కల్పిస్తూ, రోడ్డు భద్రతకు సంబంధించిన సూచనలు ప్రజలకు అందించారు. పోలీసులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, అవసరమైన సలహాలు ఇస్తూ విశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. ఇలాంటి నిరంతర పర్యవేక్షణ వల్ల గ్రామాల్లో చట్టవ్యవస్థ మరింత బలపడటమే కాకుండా, చిన్నచిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందుగానే పరిష్కారం పొందుతున్నాయి. నేరాల నివారణలో పోలీసుల ఈ చురుకైన చర్యలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రజలు కూడా పోలీసులతో సహకరిస్తూ, ఎలాంటి అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిస్తే సమాజం మరింత సురక్షితంగా, ప్రశాంతంగా మారుతుంది. పోలీసులు ప్రజల మధ్య సమన్వయం ఉంటేనే శాంతి భద్రతలు మరింత బలపడతాయి.




## ఈ నెల 28న నిర్వహించనున్న

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, సంగారెడ్డి ప్రతినిధి:**
ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకునేందుకు లోక్ అదాలత్ ఒక మంచి అవకాశమని తెలిపారు. అనవసర వివాదాలకు దూరంగా ఉండి, జీవితాలను ఇబ్బందులకు గురి చేయకూడదని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నమోదై, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మరియు రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న కేసులలో కక్షిదారులు పరస్పర అవగాహనతో రాజీ పడేందుకు లోక్ అదాలత్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 28న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**రాజీ పడదగిన కేసులు:**
క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు తదితరాల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీ కుదుర్చుకోవచ్చు. సైబర్ నేరాల విషయంలో, బాధితులు కోల్పోయిన డబ్బులను తిరిగి పొందేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రూ. 25,000/- కంటే తక్కువ మొత్తాన్ని కోల్పోయిన సందర్భంలో లోక్ అదాలత్ లో ఫిర్యాదు చేసి, కోర్ట్ అనుమతితో ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే రీఫండ్ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి అధికారులు నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించాలని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా వేగవంతమైన మరియు సులభమైన పరిష్కారం లభిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.




# ఐటీసీ-పీఎస్పీడీ కాంట్రాక్ట్ వర్కర్స్ జేఏసీ రిలే నిరహార దీక్షలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 24, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో గల ఐ టి సి పి ఎస్ పి డి కాంట్రాక్ట్ వర్కర్స్ జేఏసీ ఆధ్వర్యంలో 13వ వేతన ఒప్పందంలో పెండింగ్ అంశాలు పరిష్కరించాలని, 14వ వేతన ఒప్పందం కాంట్రాక్ట్ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో జరపాలని రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు అఖిల పక్ష నాయకులు అందరూ మద్దతు తెలిపారు. ఐ టి సి పి ఎస్ పి డి పేరుతో పంచు కార్డు ఇవ్వాలి ,కాంట్రాక్ట్ కార్మికులకు, ప్లాంటేషన్ కార్మికులకు ఇప్పుడు ఇస్తున్న వేతనాలకి అదనంగా 500 రూపాయలు ఇస్తూ ఈ వేతన ఒప్పందంలో పెంచిన మొత్తాన్ని బేసిక్ లో కలపాలి , కాంట్రాక్ట్ కార్మికులకు మొత్తం వేతనంపై ఎటువంటి సీలింగ్ లేకుండా 20% బోనస్ ఇవ్వాలి ప్రొడక్షన్ బేసిక్ లో కలపాలి సి ఫోర్ ఎల్ , బి వన్ యల్ వెంటనే రద్దు చేయాలి. వి ఆర్ఎస్ స్కీం వెంటనే అమలు చేయాలి . ఫైనల్ సెటిల్మెంట్ మరలా పునరుద్ధరించాలి. కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ నియామకాలలో సీనియార్టీ ప్రకారం పర్మినెంట్ చేయాలి అదేవిధంగా స్కిల్ మాట్రిక్స్ ప్రతి సంవత్సరం అమలు చేయాలి. కాంట్రాక్ట్ కార్మికులకు 25 డ్యూటీలు ఇస్తూ వీక్లీ ఆఫ్ లకు కూడా వేతనం ఇవ్వాలి. ప్లాంటేషన్ కార్మికులకు రవాణా సౌకర్యం డిస్పెన్సరీ మరియు అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తూ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి. కాలనీ మెయింటినెన్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పంచ్ కార్డు ఇవ్వాలి. రెండో రోజు దీక్షలకు కూర్చున్న కాంట్రాక్టు కార్మికులు బత్తుల గోపాలరావు , కాటం శ్రీనివాసరెడ్డి , తాటిపూడి ఆనంద్, ఆకిని స్వర్వేరరావు , పగడాల మల్లేష్ రెడ్డి , ఈతకోటి జాన్సన్ దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి మద్దతు గా ఐటిసి బి ఆర్ టి యు అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ షేక్ అజీమ్, గోపాల్, సాయిబాబు, బిఎమ్ఎస్ అధ్యక్షులు బిజ్జం అశోక్ రెడ్డి, బిజెపి నాయకులు చుక్కపల్లి బాలాజీ, కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో కన్వీనర్ సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఐఎన్టియుసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు వీరన్న, కాంట్రాక్ట్ కార్మికులు కుమార్, కార్మికుల నిరసనలకు సంఘీభావం తెలియచేశారు.



# కొత్త హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం


## దాసరిపాండు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 24, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయక కొత్త హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. మంగళవారం ఇంటింటి సిపిఎం పార్టీలో కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలో ఇంటింటి సిపిఎం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రేషన్ కార్డుల అన్ని రకాల పెన్షన్లు పెంచుతామనిరైతు రుణమాఫీ రైతు బంధు మహిళలకు డబ్బులు ఇస్తామని చెప్పిన హామీలు అమలు చేయకపోగా బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయడానికి బడ్జెట్ కేటాయించకుండా కొత్త పథకాలు అమలు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు హామీలు చేయకుండా మూసి సుందరీ కరణ పేరుతో నూతన విద్యా విధానం ప్రైమరీ స్కూల్ పేరుతో విద్యను నాణ్యమైన విద్యను అందిస్తూ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తామని రైతులకు రుణమాఫీ చేస్తామని హైదరాబాదు చుట్టూ రోడ్లు ఏర్పాటు చేసి హైదరాబాదు నగరాన్ని అభివృద్ధి చేస్తామని అనేక పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం కనబడుతుందన్నారు కానీ గ్రామాల్లో ఉన్న రైతులకు ఉపయోగపడే భూ నాది గాని కాలువ పూర్తి చేయడం కోసం కాలువలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో కాలువలు పూర్తి చేసి రైతులకు నీళ్లు అందించడంలో ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని అమలు కానీ హామీలను పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు రాసమల్ల సత్తయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మల్లెల శ్రీశైలం, ఏపూరి బుగ్గ రాములు, భాష బోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడలో ఉగ్రవాదుల కలకలం.. ముగ్గురు యువకులు అరెస్ట్

**విజయవాడ వించిపేటలో కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు.**
**సోషల్ మీడియాలో ఉగ్రవాద సానుభూతిపరులుగా వ్యవహరిస్తున్న ముగ్గురు అరెస్ట్**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, ఆంధ్రప్రదేశ్ డెస్క్:**
విజయవాడ నగరంలోని వించిపేటలో కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు సోమవారం అర్ధరాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించారు. సోషల్ మీడియా వేదికగా ఉగ్రవాద సంస్థలకు అనుకూలంగా ప్రచారం చేస్తున్నారనే పక్కా సమాచారంతో ఈ సోదాలు చేపట్టారు. ఉగ్రవాద గ్రూపులకు సానుభూతిపరులుగా వ్యవహరిస్తున్న ముగ్గురు యువకులు మహమ్మద్ రహమతుల్లా, డానిష్, సొహైల్ బేగ్‌లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సోషల్ మీడియాలో తీవ్రవాదాన్ని ప్రోత్సహించేలా పోస్ట్‌లు పెడుతూ, యువతను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తున్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. విజయవాడ వెస్ట్ ఏసీపీ దుర్గారావు ఈ దాడులను ధ్రువీకరించారు. వించిపేటలో ఆకస్మిక దాడులు నిర్వహించి నిందితులను కస్టడీలోకి తీసుకున్నామని ఆయన తెలిపారు. తాజా ఘటనతో నగర వాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ప్రస్తుతం అధికారులు నిందితుల మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకుని, వారికి ఎవరితోనైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో లోతుగా విచారణ జరుపుతున్నారు.

# న్యాయవాదుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా

**తెలంగాణ రాష్ట్ర బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, రంగారెడ్డి డెస్క్ :**
జనవరి 30 తారీఖున జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిలింగ్ ఎన్నిక కౌంటింగ్ రసవత్తరంగా మారిన ఎన్నిక ప్రక్రియ నేటి తో ముగించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు ఎన్నికలో విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులందరూ హైకోర్టు ప్రాంగణంలో వారిని ఘనంగా పూల పుష్పాలతో న్యాయవాదులందరూ అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఓటేసి గెలిపించిన న్యాయవాదులందరికీ అభినందనలు తెలియజేయడం జరిగింది. న్యాయపరమైన అవసరాలు మరియు న్యాయవాద సంక్షేమ నిధికి నిరంతరం తన వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారితోపాటు రాష్ట్ర బిజెపి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జనార్ధన్ గౌడ్ బిజెపి లీగల్ సెల్ న్యాయవాదులు మాణిక్ రావు ఆకుల పవన్ కుమార్ యాదవ్ బాల నర్సయ్య డిఆర్టి కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టీ. విజయ్ కుమార్ శ్రవణ్ తదితర న్యాయవాదులు కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# సేంద్రీయ వ్యవసాయ యూనిట్ సందర్శించిన డిగ్రీ విద్యార్థులు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ::**
కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం సమీపంలోని సేంద్రీయ, సమీకృత వ్యవసాయ యూనిట్‌ను క్షేత్ర పర్యటనగా సందర్శించారు. ఎకో క్లబ్, భౌతిక, రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో సాగిన ఈ పర్యటనలో విద్యార్థులు పర్యావరణహిత సాగు పద్ధతులు, సేంద్రియ సాంకేతిక విధానాలను అధ్యయనం చేశారు. జల్ జీవిక సెంటర్ డైరెక్టర్ పద్మాకర్ సేంద్రీయ వ్యవసాయం, సమీకృత సాగు విధానాలు, సుస్థిర వ్యవసాయం పై వివరాలు అందించారు. రసాయనిక ఎరువులు లేకుండానే మంచి దిగుబడులు సాధ్యమని చెప్పారు. రసాయనిక ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గుతుందని ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి తెలిపారు. ఈ పర్యటనను ఎకో క్లబ్ కోఆర్డినేటర్ దేవేందర్ వీరమల్ల సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వ్యాపారులు హాజరు కాకపోవడంతో... టేకు కలప వేలం పాట వాయిదా..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని వేంపల్లి కలప డిపోలో మంగళవారం నిర్వహించిన వేలంపాటకు వ్యాపారులు ఎవరు హాజరు కాకపోవడంతో టేకు కలప వేలం వాయిదా పడింది. ఈ మేరకు ఎఫ్. డి. ఓ అప్పయ్య వేలంపాటను వాయిదా వేశారు. గత నెలలో నిర్వహించిన వేలంపాటకు సైతం ఎవరు రాకపోవడంతో వాయిదా పడింది. కారణం వ్యాపారులు మహారాష్ట్రకు వెళ్లి కలపను కొనుగోలు చేసుకుని వస్తున్నారు. అక్కడ నాణ్యమైన కలప తక్కువ రేటుకు వస్తున్నడంతో ఇక్కడ కలపవేలం పాటకు వ్యాపారులు హాజరు కావడంలేదని అభిప్రాయం వ్యక్తం అవుతున్నాయి.

## రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ని మర్యాదపూర్వాంగా కలిసిన ఎమ్మెల్యే డా. పి. సంజీవరెడ్డి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ శాసనసభ్యులు డా.పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గంలోని పలు పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల మంజూరు కోసం, ఇటీవలి సాగునీటి సమస్యలపై వివరంగా చర్చించారు. నల్లవాగు, బసవేశ్వర, సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై చర్చించి ఈ ప్రాజెక్ట్ వలన మా ప్రాంత రైతులకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే అడగగా మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఈ చర్చలు నారాయఖేడ్ రైతు సంక్షేమానికి మైలురాయిగా మారనున్నాయి.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ కె. హరిత**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 24, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టరు, మందుల నిల్వల గదిని, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి వైద్యం కొరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సమయపాలన, అనుమతి, లేకుండా గైర్ హాజరు అయ్యే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి విద్యార్థుల హాజరు పట్టిక, మెను పట్టిక, సరుకుల నిల్వల గది, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని మెను ప్రకారం పెట్టాలన్నారు. విద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన బోధనను అందించి, విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి సారించాలని విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో బోధించాలన్నారు.

## "టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0" ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, సంగారెడ్డి ప్రతినిధి:** టీబీ రహిత జిల్లానే లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి సబ్ సెంటర్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించి, 100 రోజుల "టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, టీబీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని,ప్రజల్లో అవగాహన పెంచితే దీన్ని పూర్తిగా నిర్మూలించడం సాధ్యమని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీబీ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాయని తెలిపారు. జిల్లాలో మే 15 వరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, అధిక కేసులు ఉన్న ప్రాంతాల్లో ఇంటింటికీ సర్వేలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. 14 సంవత్సరాల పైబడినవారితో పాటు గర్భిణీలు, రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ, మొబైల్ ఎక్స్-రే వాహనాల ద్వారా వెంటనే ఫలితాలు అందజేస్తున్నారు. అవసరమైన వారికి ఉచిత చికిత్స, మందులు అందిస్తున్నామని తెలిపారు.టీబీ లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి పూర్తి చికిత్స తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు,ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొని నినాదాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు. పోలీసులు, అధికారులు, ప్రజలు కలిసి పనిచేస్తేనే టీబీ రహిత సమాజం సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆధునిక వ్యవసాయంతో అధిక దిగుబడులు, ఆదాయం సాధించాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, సంగారెడ్డి ప్రతినిధి:** వర్షాధారిత పథకాల ద్వారా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు, ఆదాయం సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవెల్లి గ్రామంలో అమలవుతున్న వర్షాధారిత అభివృద్ధి పథకాన్ని మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతులకు అందిస్తున్న పరికరాలు, రాయితీల వినియోగాన్ని సమీక్షిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు కూర్మ కొమురయ్య కూరగాయల పొలాన్ని సందర్శించి, పథకం కింద అందించిన పరికరాల వినియోగాన్ని పరిశీలించారు. రైతులు పొందుతున్న లాభాలపై కలెక్టర్ నేరుగా వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక పద్ధతులు అనుసరిస్తే దిగుబడులు పెరిగి ఆదాయం మెరుగుపడుతుందని తెలిపారు. వర్షాధారిత పథకం కింద 115 మంది లబ్ధిదారులకు సుమారు రూ.32.10 లక్షల విలువైన పరికరాలు, రాయితీలు అందించామని చెప్పారు. ఇందులో ప్లాస్టిక్ క్రేట్లు, వర్మీ బెడ్స్, తేనెటీగల పెంపక బాక్సులు వంటి పరికరాలు ఉన్నాయని వివరించారు. రైతులు సమగ్ర వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసుకుని పంటలను సమిష్టిగా విక్రయించాలి, విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సమర్థంగా వినియోగిస్తే రైతులకు మరింత లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడు ప్రభుత్వ విప్ బీర్ల ని విమర్శిస్తే సహించేది లేదు

**ఆత్మకూరు మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 24, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** ఆత్మకూరు (ఎం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ని విమర్శిస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి ఘాటుగా హెచ్చరించారు. మంగళవారం ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ....గత పదేళ్లలో అధికారంలో లేకపోయినా రాష్ట్రంలో ఏ నాయకుడు కరోనా సమయంలో చేయలేని ప్రజాసేవా ప్రతి గామ గ్రామంలో ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా గడప గడపకు కూరగాయాలు, నిత్యావసర సరుకులు, మాస్కులు, వాటర్ ప్లాంట్ లు, మంచి నీళ్ల క్యాన్లు, అంబులెన్సు సౌకర్యం కల్పించిన మంచి మనసున్న నాయకుడు ఆలేరు అభివృద్ధి ప్రధాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య పట్ల అనుచితంగా విమర్శించడం సరికాదని హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ళ పాలనలో అరకొర నిధులతో సర్పంచులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యల పాలు చేసిన ఘనత బిఆర్ఎస్ పాలనది, ఆనాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు అదే అప్పటి ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరితే లేదు అని మీరు గ్రామ పంచాయతీ తీర్మాణం ఇచ్చిన ఇవ్వకున్న తమ బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు పనులు ఇస్తామని అవమానించారన్నారు కానీ మన కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్య గెలిచిన రెండు ఏళ్ళల్లో ఆత్మకూరు మండలానికి ఇప్పుడు వరకు బిఆర్ఎస్ సర్పంచులు గా గెలిచిన దగ్గర పెట్టిన పలు అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులు ఆత్మకూరు టౌన్ కు 3 కోట్ల 50 లక్షలు, పల్లెపహాడ్ కు 80 లక్షలు, లింగరాజు పల్లి కు 1.35 లక్షలు కు 35 లక్షలు, రాఘవపురం కు 30 లక్షలు, పుల్లాయిగూడెం కు 30 లక్షలు, రహీంఖాన్ పేట కు 40 లక్షలు, ఖప్రయిపల్లి కు 40 లక్షలు తుక్కాపురం కు 40 లక్షలు, మొదుగుబావి గూడెం కు 10 లక్షలు, కేటాయించగా ఇంకా ఇంతగా వ్యక్తిగతంగా విమర్శించడం తగదు అని అంతేగాకుండా గత ఏడాది ప్రస్తుత మండు వేసవిలో కూడా బిక్కేరు వాగు పరిసర ప్రాంత అన్నదాతల కోసం చెరువులు కుంటలు నింపిన అపర భగీరతుడు బీర్ల ఐలయ్య గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు ఇవ్వకపోగా అధికారులతో వత్తిడులకు గురిచేసి సొంత డబ్బులతో పనులు చేయించి ఆత్మహత్యలకు గురి చేసింది బిఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం గెలిచిన బిఆర్ఎస్ సర్పంచులు నోరు అదుపులో పెట్టుకొని ఆత్మ పరిశీలన చేసుకొని గౌరవ ప్రధంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో కలిసి గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అంకితభావంతో పనిచేయాలని పని కట్టుగొని వ్యక్తి గత విమర్శలు చేస్తే మా నాయకులు కార్యకర్తలు తగిన గుణపాఠం చెపుతారు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జన్నాయికోడె నగేష్ సీనియర్ నాయకులు తుమ్మల నర్సి రెడ్డి, మాజీ సర్పంచులు కొమిరెల్లి రాం రెడ్డి, సుబ్బారు వెంకటేశ్వర్లు, దయ్యాల రాజు, కోసన కిష్టయ్య, సుంకిశాల ఎల్లయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మా రెడ్డి, మాజీ ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ గుండేగాని ఐలయ్య, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఎలగందుల శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తర్ల అనిల్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేగాని కిరణ్, పట్టణ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్, వార్డు సభ్యులు ఎలగందుల సైదులు, బూడిది శేఖర్ నాయకులు రంగ శ్రీను, కోరే మల్లేష్, ఉగ్గే నరేష్, తవిటి వెంకటేశ్వర్లు, ఎర్ర లింగారెడ్డి, మెట్టు తిర్మల్ రెడ్డి, పాశం అనంత రెడ్డి, దిగోజు శ్రీను,ఎండి జహంగీర్, కొంగరి పరుషరాములు, ధీగోజు సురేంద్ర చారీ, ఎలిమినేటి సురేష్, గడ్డం హరీష్, రాచమల్ల ప్రసాద్, ఏనుగు అరుణ్, గంధం రాము, పైల్ల మహేష్, పాశం మణికంత, ఎలగంధుల సాయి, కందడి మధు, ధిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు

## పిడుగు పాటుకు ఎద్దు మృతి.. రైతు కుటుంబానికి భారీ నష్టం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నారాయణఖేడ్ మండలం పరిధిలోని అక్లీయి తండా గ్రామపంచాయతీకి చెందిన జాదవ్ వసరం నాయక్ వారి కుటుంబానికి మంగళవారం అనుకోని నష్టం కలిగింది. మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా వర్షం పడుతూ మెరుపులు, గర్జనలు కొనసాగుతున్న సమయంలో పిడుగు పడడంతో వారి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. వ్యవసాయ పనులలో కీలక పాత్ర పోషించే ఎద్దు కోల్పోవడం వల్ల వారికి ఆర్థికంగా కూడా పెద్ద దెబ్బ తగిలింది. గ్రామస్థులు ఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున తగిన పరిహారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. అధికారులు ఘటనను నమోదు చేసి బాధిత కుటుంబానికి సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రబీ ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరపాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలంటూ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. కేంద్రాలకు వచ్చే ధాన్యం అదే రోజున కొనుగోలు చేసి, వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిల్లర్లు కూడా లోడింగ్ అయిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా స్వీకరించాలని స్పష్టం చేశారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ధాన్యం నిల్వకు అవసరమైన టార్పాలిన్లు, తూర్పార పట్టే యంత్రాలు, గన్నీ సంచులు, వెయింగ్ మెషీన్లు వంటి పరికరాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం రవాణా కోసం తగిన సంఖ్యలో లారీలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, సివిల్ సప్లై మేనేజర్



హరికృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై అధికారి రోజారాణి, జిల్లా వ్యవసాయ అధికారి రమణ రెడ్డి, జిల్లా తూనిక కొలతల అధికారి వెంకటేష్, జిల్లా కోఆపరేటివ్ అధికారి మురళి, మిల్లర్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 13 ఏళ్ల నరకం నుంచి విముక్తి.. కన్నుమూసిన హరీశ్ రాణా

## భారతదేశ న్యాయ, వైద్య చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో నిష్క్రియాత్మక కారుణ్య మరణం ఒక వ్యక్తికి ఆచరణలో అమలు కావడం ఇదే తొలిసారి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, ఢిల్లీ :**
సుమారు 13 ఏండ్లుగా కోమాలో ఉండి జీవచ్ఛవంలా మారిన సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థి 32 ఏండ్ల హరీశ్ రాణా కారుణ్య మరణానికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో కుటుంబ సభ్యులు హరీశ్ రాణాకు తుది వీడ్కోలు పలికారు. 13 ఏళ్ల నరకం నుంచి హరీశ్ రాణాకు విముక్తి కల్పించే ప్రక్రియను మార్చి 16న మొదలు పెట్టారు. హరీశ్ రాణాను కృత్రిమ శ్వాస వ్యవస్థ నుంచి క్రమంగా తప్పించేందుకు ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించారు. ఆసుపత్రిలోనే మంగళవారం ఆయన తుది శ్వాస విడిచారు. ఎలాంటి నొప్పి కలగకుండా, ఇబ్బంది పడకుండా ఉండేలా హరీశ్ రాణాకు లైఫ్ సపోర్ట్‌ను కొంచెం కొంచెంగా వైద్యులు తగ్గిస్తూ వచ్చారు. భారతదేశ న్యాయ, వైద్య చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో నిష్క్రియాత్మక కారుణ్య మరణం ఒక వ్యక్తికి ఆచరణలో అమలు కావడం ఇదే తొలిసారి.

**ఎవరీ హరీశ్ రాణా?**
ఢిల్లీకి చెందిన 32 ఏండ్ల హరీశ్ రాణా.. చండీగఢ్ యూనివర్సిటీలో సివిల్ ఇంజినీరింగ్ చదువుతున్న సమయంలో, 2013 ఆగస్టు 20న ప్రమాదవశాత్తు పీజీ హాస్టల్ నాలుగో అంతస్తు బాల్కనీ నుంచి కిందపడిపోయాడు. దీంతో అతని తలకు తీవ్ర గాయమైంది. శరీరం చలనం లేని స్థితికి చేరుకుంది. ప్రముఖ దవాఖాల్లో చికిత్స అందించినప్పటికీ ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి పురోగతి కనిపించలేదు. అప్పటినుంచి కోమాలోనే ఉండిపోయాడు.


**చావే అతనికి విముక్తి.. హరీష్ రాణా కన్నీటి కథ ఇది**
ఇన్నేండ్లుగా అతని తల్లిదండ్రులు ఇంట్లోనే ఉంచి చూసుకుంటున్నారు. అయితే జీవచ్ఛవంలా పడి ఉన్న తమ కుమారుడిని కారుణ్య మరణానికి అనుమతించాలంటూ హరీశ్ తల్లిదండ్రులు 2024లో



ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే వారి పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. ఇదే విషయమై సుప్రీంకోర్టుకు వెళ్లినా వారికి నిరాశే ఎదురైంది. అయితే, హరీశ్ కోలుకునే అవకాశం లేదని వైద్యులు మరోసారి నివేదికలు ఇవ్వడంతో మళ్లీ దేశ అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లారు. మెడికల్ రిపోర్ట్‌లను పరిశీలించిన కోర్టు.. హరీశ్ కేసును విచారించేందుకు అంగీకరించింది. ఈ క్రమంలోనే జనవరి 13న అతడి తల్లిదండ్రులతో మాట్లాడిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జనవరి 15న తీర్పును రిజర్వ్ చేశారు. మార్చి 11న హరీశ్ కారుణ్య మరణానికి అనుమతిస్తూ తుది తీర్పును వెల్లడించారు.

# హాస్టల్‌లో కలకలం.. యువతి స్నానం చేస్తుండగా వీడియో రికార్డింగ్.. యువకుడు అరెస్ట్


హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, హైదరాబాద్ : అమీర్‌పేట్ పరిధిలో యువతుల భద్రతపై ఆందోళన రేకెత్తించే ఘటన వెలుగులోకి వచ్చింది. హాస్టల్‌లో నివసిస్తున్న ఒక యువకుడు, హాస్టల్ యజమాని కూతురు స్నానం చేస్తుండగా సెల్‌ఫోన్‌లో వీడియో తీస్తూ అడ్డంగా దొరికిపోయాడు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా గీసుకొండకు చెందిన రంజిత్ (26) అనే యువకుడు ఉపాధి నిమిత్తం హైదరాబాద్ వచ్చి, ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూనగర్‌లో ఉన్న ఒక హాస్టల్‌లో ఉంటున్నాడు. ఆదివారం రాత్రి సమయంలో, హాస్టల్ యజమాని కుమార్తె (25) స్నానానికి వెళ్లగా, రంజిత్ అత్యంత నీచంగా తన సెల్‌ఫోన్ ద్వారా ఆ దృశ్యాలను చిత్రీకరించడం ప్రారంభించాడు. కిటికీ ద్వారా ఫోన్ పెట్టి వీడియో తీస్తుండగా, హాస్టల్ యజమాని అతనిని రెడ్ హ్యాండెడ్‌గా గమనించారు. యజమాని వెంటనే అప్రమత్తమై నిందితుడిని పట్టుకుని ఎస్సార్ నగర్ పోలీసులకు సమాచారం అందించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలోని పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రంజిత్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, అందులోని డేటాను విశ్లేషిస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అమీర్‌పేట్, ఎస్సార్ నగర్ వంటి హాస్టళ్లు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు జరగడం పట్ల పోలీసులు తీవ్రంగా స్పందించారు. హాస్టళ్లలో ఉండే యువతులు, మహిళలు తమ గదుల్లో లేదా బాత్రూమ్‌లలో ఉన్నప్పుడు కిటికీలు,



వెలుతురు వచ్చే సందుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే యజమానులకు లేదా 'డైల్ 100' ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

# ముస్లింలకు పోటీగా మాధవీలత ఢిల్లీలో పూజలు..! వీడియో వైరల్..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, ఢిల్లీ డెస్క్ :**
తెలంగాణ బీజేపీ మహిళా నాయకురాలు కొంపెల్ల మాధవీ లత మరోసారి వార్తల్లో నిలిచారు. హిందూత్వ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, ముస్లిం నేతలపై సూటి విమర్శలు చేయడంలో ముందుండే మాధవీ లత.. ఈసారి ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఎయిర్ పోర్టులో పూజలు చేశారు. ఎయిర్ పోర్టులో మహిళలు ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన రూమ్ లో కొందరు ముస్లిం మహిళలు నమాజ్ చేసుకుంటుండగా.. అక్కడికి వెళ్లి మాధవీలత పూజలు చేశారు. "ఈ హడావిడి నడుమ ఒక ప్రశాంత క్షణం-భారత హృదయంలోని దైవానికి ప్రణామాలు. లోక కళ్యాణం (ప్రపంచ శ్రేయస్సు) సాధనలో, మొదట అంతరాత్మ సఖ్యతను సాధించాలి. ఢిల్లీ విమానాశ్రయం ప్రార్థనా మందిరంలో, నేను విశ్వమాత నుండి శక్తిని పొందుతూ, దుర్గా సూక్తంలోని దివ్య శ్లోకాలలో లీనమయ్యాను. మన గొప్ప దేశమైన భారత్, మన ప్రాచీన ఆరాధనా విలువలకు నిదర్శనంగా ఈ పుణ్యక్షేత్రాలను అందిస్తున్నప్పటికీ, వాటి శుద్ధి (పవిత్రత) బాధ్యత మనపైనే ఉంది. ఇవి సాధకుడికి, భక్తుడికి మరియు ప్రశాంత ఆత్మకు చెందిన ప్రదేశాలు. ఈ ప్రార్థనా మందిరాలలోని ప్రతి అంగుళాన్ని ఒక పుణ్యక్షేత్రంగా భావిద్దాం. అవి గాఢమైన నిశ్శబ్దానికి మరియు లోతైన ఆధ్యాత్మిక అనుబంధానికి నిలయాలుగా నిలవాలి" అంటూ





మాధవీ లత ట్వీట్ చేశారు. దీనికి ఆ వీడియోను కూడా జత చేశారు. మాధవీ లత వీడియో ఎక్స్ లో వైరల్ అవుతోంది. దీనిపై జనం రెండుగా విడిపోయారు. కొందరు ఆమె చర్యకు మద్దతు పలుకుతుండగా.... మరికొందరు మాత్రం మతసామరస్యాన్ని దెబ్బతీసే చర్యగా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల జాతీయ కోఆర్డినేటర్ మహమ్మద్ వసీం.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, మాజీ పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను ట్యాగ్ చేస్తూ, "ప్రార్థన గది కేవలం నిశ్శబ్ద ప్రార్థనలు మరియు ధ్యానం కోసం మాత్రమే కాబట్టి దయచేసి చర్య తీసుకోండి. ఈ మహిళ శబ్దంతో, కెమెరాతో ప్రార్థన చేస్తూ నియమాన్ని ఉల్లంఘించి, ఇతరులకు అసౌకర్యం కలిగిస్తున్నారు" అని అన్నారు.

# ఇసుక సరఫరా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే అక్రమ రవాణాపై కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
జిల్లాలో ఇసుక సరఫరాను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్, ఎస్పీ అక్షాంక్ యాదవ్‌తో కలిసి ఇసుక సరఫరా, వినియోగం, నిల్వలు, రవాణాపై సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, మైనింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలు, ప్రభుత్వ పనుల కోసం అవసరమైన ఇసుకను పూర్తిగా ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక రీచ్‌ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇసుక నిర్వహణలో మరింత సమర్థత సాధించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ రవికుమార్, ఇరిగేషన్ ఎస్ఈ రవీందర్, జిల్లా రవాణా అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు


# సెలవుల వేళ పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, న్యాల్కల్ :**
న్యాల్కల్ మండల పరిధిలోని హద్నూర్ పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఎస్సై దోమ సుజిత్ ఒక ప్రకటనలో మాట్లాడుతూడ ప్రస్తుతం పాఠశాలలకు సెలవులు ఉండగా, ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తయ్యాయి, పదవ తరగతి పరీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో పిల్లలు ఎక్కువగా ఇంటి వద్దనే ఉంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. మొబైల్ ఫోన్ల వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తుల ఫోన్లకు స్పందించవద్దని, ఓటీపీలు వంటి వ్యక్తిగత వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని హెచ్చరించారు. సైబర్ నేరస్తుల నుంచి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే సెలవుల కారణంగా పిల్లలకు ద్విచక్ర వాహనాలు లేదా కార్లు ఇవ్వకూడదని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఇది కుటుంబాలకు తీవ్ర బాధ కలిగిస్తుందని చెప్పారు. ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని కోరారు. పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయడం అత్యంత అవసరమని, వారి భవిష్యత్తు దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కావున పోలీసుల సూచనలు పాటిస్తూ తల్లిదండ్రులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండి సురక్షితంగా ఉండాలని హద్నూర్ పోలీసులు తెలియజేశారు.

# గుండెపోటుతో మహిళ మృతి.!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, భద్రాద్రి కొత్తగూడెం :**
జిల్లాలోని చర్ల మండలంలోని ఆర్ కొత్తగూడెం గ్రామంలోని మిరపచేనులో మిర్చి కోత కోస్తున్న వ్యవసాయ కూలి మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పర్ణశాల దగ్గర రాళ్లగూడెంకు చెందిన చిలకాని కనకం ఆర్ కొత్తగూడెం గ్రామంకు చెందిన ఒక రైతు చేలో మిరప పండ్లు కోసేందుకు వెల్లింది. మిరప పండ్లు కోస్తుండగా అస్వస్థతకు గురయిన కనకం వాంతులు చేసుకొని స్రృహ కోల్పోయింది. గమనించిన తోటి కూలీలు ఆమెను హుటాహుటిన సత్యనారాయణపురం ప్రాదమిక ఆరోగ్య కేంద్రంకు తరలించారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్ నగేష్ అప్పటికే ఆమె గుండెపోటుతో మృతిచెందినట్లు దృవీకరించారు. మృతురాలికి భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పనులు చేస్తూ కనకం ప్రాణాలను కోల్పోవడం కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులను కంటతడిపెట్టించింది.




# హాస్టల్ ప్రహరీ గోడ సరిహద్దుల పరిశీలన......!

### - సరిహద్దులను పరిశీలించిన కోహిర్ మున్సిపల్ చైర్మన్, తహసీల్దార్, ఎస్సై



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, జహీరాబాద్ :** కోహిర్ మున్సిపాలిటీ పరిధిలోని బాయిస్ హాస్టల్ ప్రహరీ గోడ పనులను పరిశీలించారు కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్, కోహిర్ తహసీల్దార్ సుప్రియ, ఎస్సై నరేష్, ఈ సందర్భంగా వారు ప్రహరీ సరిహద్దులు సక్రమంగా ఉన్నాయ లేదా అని పరిశీలించి సమస్యలు రాకుండ నిర్మాణ పనులు జరపాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కాలనీ వాసులకు, ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం హాస్టల్ ప్రహరీ గోడకు కేటాయించిన స్థలంలోనే నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వెంకటేశం, తహసీల్దార్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మార్చి 31న మాంసం షాపులు బంద్.. కారణమిదే!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, హైదరాబాద్:** మహావీర్ జయంతిని పురస్కరించుకుని మార్చి 31న (మంగళవారం) హైదరాబాద్ నగరవ్యాప్తంగా మాంసం దుకాణాలు, వధశాలలు మూసివేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) ఆదేశించింది. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మార్చి 23న అధికారిక సర్క్యులర్ జారీ చేశారు. నగర పరిధిలోని పశువులు, గొర్రెలు, మేకల వధశాలలతో పాటు అన్ని రకాల రిటైల్ మాంసం మరియు బీఫ్ దుకాణాలు ఆ రోజంతా మూసి ఉంచాలని స్పష్టం చేశారు. జైన మత తీర్థంకరుడైన వర్ధమాన మహావీరుని జన్మదినోత్సవం సందర్భంగా అహింసను పాటించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తమ పరిధిలోని అన్ని విభాగాల్లో ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. గతంలో కూడా స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి వంటి ప్రత్యేక సందర్భాల్లో జీహెచ్‌ఎంసీ ఇటువంటి ఆంక్షలను అమలు చేసిన సంగతి తెలిసిందే.

# విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం పై అవగాహన

### గెస్ట్ లెక్చరర్ గా ఆదర్శ రైతు స్వరణ్ పాల్ సింగ్ చే బోధన




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 24, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు "వ్యవసాయం సేంద్రియ వ్యవసాయం" అంశంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేంద్రియ వ్యవసాయ రైతు స్వరణ్ పాల్ సింగ్ హాజరై విద్యార్థులకు గెస్ట్ లెక్చరర్ గా బోధించారు. ఈ సందర్భంగా ఆయన సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, సహజ పద్ధతుల ద్వారా పంటల సాగు, ఆరోగ్యానికి దాని ప్రయోజనాలు గురించి వివరించారు. రసాయనాల వినియోగం తగ్గించి ప్రకృతి సహజ పద్ధతులను అనుసరించాలనే సందేశాన్ని విద్యార్థులకు అందించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడక రాజు మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సులోనే సేంద్రియ వ్యవసాయం గురించి అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో వ్యవసాయం పట్ల ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది.

# ప్రపంచంలోనే అత్యంత 'చెత్త' దేశంగా పాకిస్థాన్ రికార్డు..



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, వెబ్ డెస్క్:** ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన దేశంగా పాకిస్థాన్ నిలిచింది. 8వ ప్రపంచ గాలి నాణ్యత నివేదిక ప్రకారం.. బంగ్లాదేశ్, తజికిస్థాన్ లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక భారత్ ఈ లిస్టులో ఆరో స్థానంలో ఉంది. స్విస్ గాలి నాణ్యత సాంకేతిక సంస్థ ఐక్యూఎయిర్ ప్రచురించిన ఈ 2025 నివేదిక ప్రపంచ గాలి నాణ్యత స్థితిని వెల్లడించింది.143 దేశాలు.. ప్రాంతాల్లోని 9,446 నగరాల్లో ఉన్న 40,000 పైగా పర్యవేక్షణ కేంద్రాల డేటా ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. ప్రభుత్వ, విద్యా, స్వచ్ఛంద, ప్రైవేటు సంస్థలతో పాటు పౌర శాస్త్రవేత్తలు ఈ డేటాను అందించారు. ఇక వాయు కాలుష్యంలో చైనా 20వ స్థానంలో నిలవగా, అమెరికా 120వ, యునైటెడ్ కింగ్ డమ్ 110వ స్థానాల్లో ఉన్నాయి.ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన పిఎమ్ 2.5 మార్గదర్శకాలను ప్రపంచంలో కేవలం 13 దేశాలు లేదా భూభాగాలు మాత్రమే చేరుకోగలిగాయి. ఆ 13 దేశాలు లేదా భూభాగాలు: ఫ్రెంచ్ పొలినీసియా, ప్యూర్టో రికో, యుఎస్ వర్జిన్ ఐలాండ్స్, బార్బడోస్, న్యూ కాలెడోనియా, ఐస్ లాండ్, బెర్ముడా, రీయూనియన్, అండొరా, ఆస్ట్రేలియా, గ్రెనడా, పనామా, ఎస్టోనియా.నివేదికలోని వివరాలు చూస్తే.. "143 దేశాలు లేదా భూభాగాలలో 130 (91 శాతం) డబ్ల్యూహెచ్ఓ వార్షిక సగటు పిఎమ్ 2.5 మార్గదర్శక విలువను అధిగమించాయి. అత్యంత కలుషితమైన ఐదు దేశాలు పాకిస్థాన్, బంగ్లాదేశ్, తజికిస్థాన్, చాద్, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో. ఇక ప్రపంచంలోని అత్యంత కలుషితమైన 25 నగరాలు అన్నీ భారత్, పాకిస్థాన్, చైనాలలో ఉన్నాయి. అత్యంత కలుషితమైన నాలుగు నగరాల్లో మూడు భారత్‌లోనే ఉన్నాయి.ఇక నగరాల విషయానికి వస్తే ఉత్తరప్రదేశ్ అత్యంత కలుషితమైనది. చైనాలోని హోటన్, మేఘాలయలోని బైర్నిహాత్ తర్వాతి స్థానాల్లో నిలవగా, ఢిల్లీ నాలుగో స్థానంలో, పాకిస్థాన్ లోని ఫైసలాబాద్ ఐదో స్థానంలో ఉన్నాయి. దక్షిణాఫ్రికాలోని న్యూవౌడ్‌విల్లే 1.0 'గ్రా/ఎంట పిఎమ్ 2.5 సాంద్రతతో ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా నమోదైంది."2025లో అటవీ కార్చిచ్చుల ప్రభావం గతంలో తక్కువ గ్రావీ2.5 స్థాయిలను చూసిన ప్రాంతాలపై తీవ్రం అయింది. ఫలితంగా 2024లో 17 శాతం ఉన్న ప్రపంచ నగరాలు 2025లో కేవలం 14 శాతం మాత్రమే డబ్ల్యూహెచ్ఓ వార్షిక గ్రావీ2.5 మార్గదర్శకాన్ని చేరుకున్నాయి," అని నివేదిక వివరించింది. ఈ ధోరణి స్వచ్ఛమైన గాలి కోసం చురుకైన పర్యవేక్షణ, ప్రణాళిక అవసరమని" స్పష్టం చేసింది.స్వచ్ఛమైన గాలిని నిర్వహించడం ఒకే లక్ష్యాన్ని చేరుకోవడం కాదని, నిరంతర అభివృద్ధికి దీర్ఘకాలిక నిబద్ధతతో కూడిన కృషి అవసరమని నివేదిక అభిప్రాయపడింది. "పిల్లలకు వాయు కాలుష్య ప్రభావం జీవితకాలం ఉంటుంది. శ్వాసకోశ నష్టం కోలుకోలేనిది. పిల్లలు తాము ఎంచుకోని గాలి నాణ్యత యొక్క శాశ్వత ఆరోగ్య ఖర్చులను భరించాల్సి ఉంటుంది" అని అది తీవ్రంగా హెచ్చరించింది.

# శ్రీరామ నవమి ఎప్పుడు? భద్రాచలంలో కల్యాణం ఏ రోజు?





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24, మెయిన్ డెస్క్ :** భారతీయ సంస్కృతిలో ధర్మానికి ప్రతిరూపమైన శ్రీరామచంద్రుడి జన్మదినం 'శ్రీరామనవమి'. లోకోద్ధరణ కోసం అయోధ్యలో దశరథ నందనుడిగా రాముడు అవతరించిన ఈ పర్వదినం, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. దేశవ్యాప్తంగా రామనామ స్మరణతో మారుమోగే ఈ వేడుకలు, ముఖ్యంగా దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలంలో అత్యంత వైభవంగా జరగనున్నాయి.చైత్ర శుద్ధ పాడ్యమి (ఉగాది) నుంచే ప్రారంభమైన వసంత నవరాత్రులు నవమి నాటికి పరాకాష్టకు చేరుకుంటాయి. ఈ ఏడాది 2026, మార్చి 27వ తేదీన (శుక్రవారం) భద్రాద్రిలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మార్చి 26న నవమి తిథి ప్రవేశించినప్పటికీ, సూర్యోదయ తిథి మరియు వైష్ణవ సంప్రదాయం ప్రకారం 27నే ప్రధాన వేడుకలు జరగనున్నాయి.

**అభిజిత్ లగ్నంలో కళ్యాణం :** భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో వేలాదిమంది భక్తుల సమక్షంలో ఉదయం 11:06 గంటల నుంచి మ 1:31 గంటల మధ్య అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణం అత్యంత శాస్త్రోక్తంగా జరుగుతుంది. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి లేదా మంత్రులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించడం ఇక్కడి ఆచారం. మరుసటి రోజు, అంటే మార్చి 28న స్వామివారి మహా పట్టాభిషేక మహోత్సవం కన్నుల పండువగా సాగనుంది.

**అయోధ్య చరిత్రలో మరో అద్భుత ఘట్టం, ఏంటి 'శ్రీరామ యంత్రం'?**

భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు..ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల కోసం చలువ పందిళ్లు, తాగునీరు, మజ్జిగ సౌకర్యాలను కల్పించారు. కల్యాణాన్ని ప్రత్యక్షంగా చూడలేని భక్తుల కోసం ఆర్టీసీ ద్వారా తలంబ్రాలను నేరుగా ఇంటికే పంపించే ప్రత్యేక విభాగాన్ని కూడా ప్రారంభించారు. భద్రాద్రి రాముడి కల్యాణ తలంబ్రాలను శుభకార్యాల్లో ఉపయోగించుకోవడం భక్తులు మహాభాగ్యంగా భావిస్తారు.

**శ్రీరామ నవమి రోజు ఈ దానాలు చేయండి.. కానీ ఈ తప్పులు చేసి పాపాలు మూటకట్టుకోవద్దు!**

ధర్మ స్థాపనకు మార్గదర్శి రాముడి జీవితం కేవలం ఒక పురాణ గాథ మాత్రమే కాదు, అది ఒక సంపూర్ణ జీవన విధానం. పితృవాక్య పరిపాలన, ఏకపత్నీ వ్రతం, ప్రజా రంజక పాలన వంటి ఆదర్శాలతో 'రామరాజ్యం' ఎలా ఉండాలో ఆయన చేసి చూపించారు. నేటి సమాజంలో నైతిక విలువలు కాపాడుకోవడానికి రాముడి అడుగుజాడల్లో నడవడం ఎంతో అవసరమని ఆధ్యాత్మిక వేత్తలు ప్రబోధిస్తున్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో 27న, శ్రీరామనవమి వేడుకలు

### సాంప్రదాయంగా జరగనున్న శ్రీరాముని కళ్యాణ మహోత్సవం

### ఆలయ శాశ్వత అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 24, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఈనెల 27వ తేదీన శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం వారు వివరాలు చెబుతూ ఆలయ ట్రస్ట్ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ శోభారాణి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనున్నట్లు చెప్పారు. అందుకోసం పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఆలయాన్ని పూలమాలలు పచ్చని తోరణాలతో అలంకరించి ముస్తాబు చేయనున్నట్లు చెప్పారు. శ్రీ స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకాల అనంతరం నూతన వస్త్రాల అలంకరణ తర్వాత కల్యాణ తంతు కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టినట్లు చెప్పారు. దాతల, చిట్టి సభ్యుల దాతృత్వంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, 2005-06 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. దాతల గోత్రనామార్చనలతో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనే పుణ్య దంపతులు వివరాలు వెల్లడించాలని తెలిపారు.

# పాత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 24, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి - జి - రాంజి చట్టాన్ని రద్దు చేసి పాత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఉపాధి కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రాజపేట మండలం బొందుగుల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పౌల్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దుచేసి నూతన చట్టాన్ని తేవడం చాలా దారుణమని విమర్శించారు. పాత చట్టంలో కార్మికులకు హక్కులు ఉంటే నూతన చట్టంలో హక్కులు తీసేసి అడుక్కునే విధంగా చట్టాన్ని రూపొందించారని అన్నారు. గత చట్టం వ్యవసాయ కార్మికులకు, సన్నా చిన్న కారు రైతాంగానికి, పేదలకు ఉపయోగపడితే నేడు మోడీ తెచ్చిన నూతన చట్టం భూస్వాములకు, పెట్టుబడిదారులకు, నయా ధనికులకు ఉపయోగపడుతుందని అన్నారు. గత చట్టం వేతన డిమాండును రూపొందిస్తే నేటి చట్టం డిమాండ్ కాదు కదా పని లేకుండా పోతుందని ఆవేదన వెలిబుచ్చారు. కార్మికులను రెండుసార్లు ఫోటో తీయడం, కంటి చూపు సరిగా పడటం లేదని చాలామందిని పని నుండి దూరం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే నాలుగైదు కిలోమీటర్లు కార్మికులు నడిచి వెళ్లి పని చేయవలసి వస్తుందని, పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, తాగడానికి నీళు ,, ప్రమాదం జరిగితే మెడికల్ కిట్టు లాంటివి కూడా లేవని అన్నారు. పారా, గడ్డపార, తట్ట పనిముట్లు ఇచ్చే నాథుడే లేడని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం నూతన చట్టాన్ని విరమించుకొని పాత చట్టాన్ని కొనసాగించి కార్మికులను యొక్క సమస్యలను పరిష్కరించాలని పౌల్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పులి మల్లేశం, కట్ట శ్రీకాంత్, బోడా శేఖర్, బాల్దే బాబు, సీసా మల్లేష్, మోక్క వరలక్ష్మి, దొరకల సత్తయ్య, చింతకాయల కిష్టయ్య, ముత్యం చంద్రమ్మ, ముత్యం సంతోష, వార్డు మెంబర్ సత్యవనజ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు... సట్టు తిరుమలేష్





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 24, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేట బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో రైతు భరోసా, రుణమాఫీ, స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ప్రభుత్వాన్ని నిలాతీయడానికి అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఠాగూర్ భగత్ సింగ్ తో పాటు జనరల్ సెక్రెటరీ మిట్ట కార్తీక్ లను ముందస్తు అక్రమ అరెస్ట్ చేశారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని బిఆర్ఎస్ మండల ఆధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అన్నారు. మండల ఉపాధ్యక్షుడు ఎర్ర గోకుల జస్వంత్, పట్టణ అధ్యక్షుడు బెడిదే వీరేశం, మండల సెక్రెటరీ రెడ్డబోయిన రాజు, వరుణ్ రమేష్, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు బొంగోని ఉప్పలయ్య, విష్ణు పార్టీ నాయకులను రాజపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నికైన సూదగాని శ్రీహరి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 24, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ఇతర సభ్యులను ఏక గ్రీవంగ అందరూ కలసి రెండవ సారి ఎన్నుకోవటం జరిగినది. అధ్యక్షుడిగా సూదగాని శ్రీహరి, ఉపాధ్యక్షులు గా పెంట రమేష్, సారాశి సంతోష, ప్రధాన కార్యదర్శిగా అయిరేని కృష్ణ, సహాయ కార్యదర్శి గా దండమేని గణేష్, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శిగా బి.రేణుక, కార్యవర్గ సభ్యులుగా కనకరాజు మరియు నవితలను ఎన్నుకోవటం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు సుదగాని శ్రీహరి మాట్లాడుతు రెండవ సారి నా ఎన్నికకు సహకరించిన న్యాయవాద సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ... యాదగిరిగుట్ట కోర్టు కు, పర్మినెంట్ కోర్టు బిల్డింగ్ కు నా తోటి న్యాయవాదరుల సహకారంతో కృషి చేస్తానన్నారు. ఈ సమావేశానికి సీనియర్ న్యాయవాదులు గుడ్ల స్వామి, మొగుల్లా రాజిరెడ్డి, గొట్టిపాముల సాయికృష్ణ, డప్పు వీరస్వామి,ఎరుకల సత్యనారాయణ తదితర న్యాయవాదులు హాజరయ్యారు.

## బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక అక్రమ అరెస్టులు ముక్కెర్ల సతీష్ యాదవ్



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి అరాచక కమిషన్ పాలనతో తెలంగాణను భ్రష్టు పట్టిస్తూ ప్రజల బతుకులను ఆగం చేస్తూ భవిష్యత్ తరాలకు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం నీ అడుగడుగునా నిలదీస్తున్న బిఆర్ఎస్ బిసి కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం తలపెట్టిన సందర్భంగా మంగళవారం పోలీసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా ఇంటిదగ్గర అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముక్కెర్ల సతీష్ యాదవ్ మాట్లాడుతూ...ఇలాంటి అక్రమ అరెస్టుకి భయపడేది లేదని ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇలాంటి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టడం, ఈ ప్రభుత్వం దుర్మార్గ పాలన లో విసుకు చెందిన ప్రజలు రాబోయే ఎలక్షన్ల లో కాంగ్రెస్ పాలనను అంతం చేయడం తథ్యం అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముక్కెర్ల సతీష్ యాదవ్ అలాగే కర్రె చంద్రశేఖర్ అన్నారు. ఇలాంటి అక్రమ కేసులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ప్రజల కోసం పనిచేయడంలో బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుంది, అరెస్ట్ అయిన వారిలో యాదాద్రి భువనగిరి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ & యాదగిరిగుట్ట బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు ముఖ్యర్ల సతీష్ యాదవ్, మల్లాపురం గ్రామ శాఖ ఇన్చార్జ్ మరియు వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్ ఉన్నారు.

## స్వయం సహాయక సంఘాల
# మహిళలకు న్యాయం చేయాలి : బీజేపీ నిరసన

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 24, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి పట్టణంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం నేతృత్వంలో బాధిత మహిళలతో కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, మహిళలకు అందాల్సిన ఆర్థిక సాయం, రుణ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందకపోవడానికి స్థానిక అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కరించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు రావాల్సిన అన్ని ప్రయోజనాలను వెంటనే అందజేయాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాదారాజు ఉమా శంకర్ రావు, జిల్లా కార్యదర్శులు మేడి కోటేష్, వైజయంతి, కౌన్సిలర్లు వంగెటి సుచరిత, బండారు స్వర్ణలత, తుమ్మల యాస్మిన్ నగేష్, మాజీ కౌన్సిలర్లు నల్లమాస సుమ వెంకటేష్, జనగాం కవిత, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి,ఉడుత భాస్కర్, మంగు నర్సింహ, పట్టణ ఉపాధ్యక్షుడు యట వెంకటేష్, కొల్లోజు సతీష్, ఇండ్ల సత్యలక్ష్మి, కొలిచిలిమ మల్లికార్జున్, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్, దాసరి స్వామి, తాడూరి రాజ్ కుమార్, ఎరుపుల శివ, వాస నర్సింగ్ రావు, అందే విజయ్, కారుపాటి రాజు, గాయపాక పృద్వి, పట్నం కిట్టు, రావుల సంతోష్, జక్రిపోతుల భరత్, మామిడాల పవన్, కోళ్ల సుధాకర్, బండారు శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఆరోపణల్లో వాస్తవం లేదు : యాదగిరిగుట్ట ప్రధాన అర్చకుడు వెంకటాచార్యులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 24, యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన అర్చకుడు కాండూరి వెంకటాచార్యులు తనపై వచ్చిన జాతా శౌచం (పురుడు మైల) ఆరోపణలను ఖండించారు. తాను పూర్తిగా శాస్త్రం, ధర్మం ప్రకారమే విధులు నిర్వర్తిస్తున్నానని స్పష్టం చేశారు.ఇటీవల బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న సందర్భంలో తనపై వచ్చిన విమర్శల్లో ఎలాంటి నిజం లేదని ఆయన తెలిపారు. పురుడు జరిగిన కుటుంబంతో తమకు నాలుగు తరాల దూరం ఉండటంతో జాతా శౌచం వర్తించదని వివరించారు. అదేవిధంగా ఆ కుటుంబంతో ఎలాంటి సంబంధాలు లేవని, సమాచారం కూడా అందలేదని చెప్పారు. దైవ కార్యక్రమాల సమయంలో దీక్ష దారణ చేసిన తర్వాత అశౌచాలు వర్తించవని శాస్త్రం స్పష్టంగా చెబుతోందని వెంకటాచార్యులు పేర్కొన్నారు. ఆలయంలో క్రమశిక్షణ పాటించేలా సూచనలు చేయడం వల్ల కొందరు కక్ష సాధింపుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. 43 సంవత్సరాలుగా స్వామివారి సేవలో నిష్ఠగా కొనసాగుతున్నానని, శాస్త్ర విరుద్ధంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. తనపై విమర్శలు చేసే వారు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని కోరారు.



# జనంపల్లి రెసిడెన్షియల్ స్కూల్లో ఉచిత వైద్య శిబిరం





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 24, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామన్నపేట ఆర్‌బీఎస్‌కే బృందం ఆధ్వర్యంలో జనంపల్లి రెసిడెన్షియల్ స్కూల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. మనోహర్, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి డా. రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం సభ్యులు, నిపుణులు డా. వీరన్న (పీడియాట్రిషన్), డా. పాండు (డెంటల్), డా. స్వాతిభాయి (గైనకాలజీ), డా. శ్రీదేవి (ఆప్తమాలజిస్ట్) పాల్గొన్నారు. అలాగే పారామెడికల్ సిబ్బంది కళ్యాణి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజు సమక్షంలో కార్యక్రమం కొనసాగింది. ఈ శిబిరంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, హెమోగ్లోబిన్ (సిఆర్‌పి) పరీక్షలు, మానసిక ఆరోగ్యంపై స్ట్రెస్ మేనేజ్‌మెంట్ అవగాహన కల్పించారు. అవసరమైన విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు.

## వ్యవసాయ కూలీలకు నష్టం చేసే వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్..**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 24 , ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం మోసం గ్రామంలోనీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే కూలీలతో ఆయన మాట్లాడుతూ వలసలను అరికట్టి గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించినటువంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర బిజెపి సర్కార్ రద్దుచేసి దాని స్థానంలో విబిజి రాంజీ అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చి మహాత్మా గాంధీ పేరుని తొలగించి వ్యవసాయ కార్మికులకు నష్టం చేసే విబీజి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి వ్యవసాయ కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నది. ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలతో మాట్లాడారు.పని ప్రదేశం నుండి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కి చారవాణి ద్వారా సమాచారం అందించడంతో సీసీ మాట్లాడి మేము అధికారులకు సమాచారం ఇస్తామని చెప్పడం జరిగింది.కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఉపాధి హామీ కూలీలకు కనీసం మంచినీరు కూడా అందించలే కపోతున్నారని అన్నారు.ఉపాధి హామీ పని ప్రదేశంలో మంచినీరు లేకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి నీ చరవాణి ద్వారా మంచినీరు ఎందుకు అందించలేక పోయారూ అని అడగగా ఉపాధి హామీ కూలీలు ఆ నీరు ఇంటికి తీసుకెళ్తున్నారని చెప్పారు. రెండు క్యాన్ల నీళ్లు కూలీలకే సరిపోవు ఇంటికి ఎట్లా తీసుకెళ్తారు ? ఇలా అనడం సరికాదని ఉపాదా హామీ కూలీలను అవమాన పరుస్తున్నారని అన్నారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు గాని మెడికల్ కిట్టు గాని పనిముట్లు గాని ఇవ్వడం లేదు. ఎవరికైనా ఏమైనా అయితే ఎవరు పట్టించుకునే పరిస్థితిలో లేరు అని ఉపాధి కూలీలు అంటున్నారు. అధికారులు మంచి నీటి బిల్లులు పెట్టుకోవడం తప్ప మంచినీరు అందించడం లేదని అన్నారు.అందులో భాగమే ఉపాధి హామీ కూలీలకు రోజుకు రెండుసార్లు ఫోటోలు తీయడం ప్రారంభమైంది. ఫోటో రానీయడల ఆ రోజు ఉపాధి పని నిర్వహించిన గైర్హాజరు గానే భావించవలసి వస్తుంది. ఇప్పటికే పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఉపాధి హామీ సిబ్బందికి సైతం ప్రతినెల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కూలీలకు గడ్డపార, తట్ట, పారా పనిముట్లు కొనుగోలు చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ రక్షణకై కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వి బి జి రామ్ జి చట్టం రద్దుకై పోరాడాలని కూలీలకుపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల బొరుకుటే రాజేందర్ ఉపాదామి కూలీలు తదితర కూలీలు పాల్గొన్నారు .

# ‘ధురంధర్: ది రివెంజ్‘ – మూవీ రివ్యూ !



రణ్ వీర్ సింగ్ హీరోగా ఆదిత్య ధర్ దర్శకత్వంలో రూపొందిన ‘ధురంధర్‘ క్రితం ఏడాది డిసెంబర్ లో థియేటర్లకు వచ్చింది. భారీ బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమా, సంచలన విజయాన్ని సాధించింది. దాంతో సహజంగానే సీక్వెల్ కోసం ఆడియన్స్ వెయిట్ చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో ఈ నెల 19వ తేదీన ‘ధురంధర్: ది రివెంజ్‘ థియేటర్లలో దిగిపోయింది. సాంకేతిక కారణాల వలన తెలుగు వెర్షన్ మాత్రం రెండు రోజుల ఆలస్యంగా విడుదలైంది.జస్కిరాత్ సింగ్ (రణ్ వీర్ సింగ్) తన పేరును ‘హంజా అలీ మజారి‘గా మార్చుకుని, స్పై ఏజెంట్ గా పాకిస్థాన్ లో అడుగుపెడతాడు. తాను అనుకున్నది సాధించడం కోసం మాఫియా ముఠా వైపు అడుగులు వేస్తాడు. అక్కడి రాజకీయాలు ఉగ్రవాదంతో ఎలా ముడిపడి ఉన్నాయనేది గమనించడం మొదలుపెడతాడు. భారత్ ను దెబ్బతీయడానికి పాకిస్థాన్ ఎలాంటి ప్రణాళికలను సిద్ధం చేస్తుందనే విషయాన్ని పసిగట్టడంపై పూర్తి దృష్టి పెడతాడు. ‘ల్యారీ‘ నగరంలోని మాఫియా ‘కరాచీ‘ పట్టణాన్ని ప్రభావితం చేస్తూ ఉంటుంది. కరాచీలోని పరిస్థితులు పాకిస్థాన్ పై ప్రభావం చూపుతుంటాయి. అందువలన ‘ల్యారీ‘పై పట్టు సాధించడానికి ఒక వైపున ‘బలోచ్‘లు .. మరో వైపున ‘పఠాన్‘లు ప్రయత్నం చేస్తూ ఉంటారు. తన అన్నయ్య రెహమాన్ చావుకి కారణమైన అర్షద్ పప్పూ (అశ్విన్ ధర్)ను అంతం చేసి, ఆ పీఠాన్ని దక్కించుకోవడానికి ఉజెయిర్ బలోచ్ (డానిష్) ప్రయత్నిస్తూ ఉంటాడు. అయితే ఆ ప్రయత్నం నెరవేరకుండా హంజా అడ్డుపడుతూ ఉంటాడు.దావూద్ ఇబ్రహీం మంచాన పడినప్పటికీ, అతని కనుసన్నలలోనే అనుచరులు పనిచేస్తూ ఉంటారు. అతని ఆదేశం మేరకు పనులు జరిగేలా ఇక్బాల్ (అర్జున్ రాంపాల్) పర్యవేక్షిస్తూ ఉంటాడు. భారత్ లోని ఉత్తర్ ప్రదేశ్ లోని ఎన్నికలను ప్రభావితం చేయడానికి వేలకోట్ల నకిలీ కరెన్సీని తరలించడానికి సన్నాహాలు జరుగుతూ ఉంటాయి. అలాగే ఒక వైపు నుంచి మారణ ఆయుధాలను .. మాదక ద్రవ్యాలను, మరో వైపున తీవ్రవాదులను తరలించడానికి ప్రయత్నాలు జరుగుతూ ఉంటాయి.

ఏయే వైపులా నుంచి భారత్ కి ప్రమాదం పొంచి ఉందనేది హంజాకి పూర్తిగా అర్థమవుతుంది. అదే సమయంలో అతను ఎవరనేది ఎస్పీ అస్లామ్ (సంజయ్ దత్)కి డౌట్ వస్తుంది. హంజా .. భారత్ కి చెందిన సీక్రెట్ ఏజెంట్ అనే విషయం ‘ఎలీనా‘ (సారా అర్జున్)తో పాటు, ఇక్బాల్ ముఠాకి తెలిసిపోతుంది. అప్పుడు ఏం జరుగుతుంది? హంజా ఎలాంటి పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది? అతను అక్కడి నుంచి ప్రాణాలతో బయటపడతాడా లేదా? గతంలో సైన్యంలో చేరడం కోసం శిక్షణ తీసుకున్న అతను, ఇండియాలో జైలు జీవితాన్ని ఎందుకు అనుభవించవలసి వచ్చింది? అనేది మిగతా కథ.భారత్ లో మారణకాండను సృష్టించడం కోసం పాకిస్థాన్ లోని తీవ్రవాదులు అనేక మార్గాల ద్వారా ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. వాళ్ల ప్రణాళికలు ఏమిటనేది పసిగట్టి .. వాళ్ల నుంచి భారత్ ని రక్షించడం కోసం అక్కడి నేలపై అడుగుపెట్టిన ఒక ఖైదీ కథ ఇది. ఉన్న ఊరు పట్ల .. కన్న తల్లి పట్ల .. దేశం పట్ల ప్రేమ ఉన్నవాడు, వాటిని కాపాడుకోవడం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయడు అనే కాన్సెప్ట్ తో ఈ కథ ముందుకు వెళ్లడం కనిపిస్తుంది.ఈ కథ .. పాకిస్థాన్ లోని హీరో చుట్టూ తిరుగుతుంది. దర్శకుడు ఈ పాత్రను తీర్చిదిద్దిన తీరు, ఈ సినిమాలో హైలైట్ గా నిలుస్తుంది. హీరో తన ప్రాణాలను గురించి ఎక్కడా ఎప్పుడూ ఆలోచన చేసినట్టుగా కనిపించడు. ఇండియాను దెబ్బతీసే ఏ ఆయుధం అటువైపు వెళ్లకూడదనే ఉద్దేశంతో అతను వ్యవహరించే విధానమే ఈ పాత్రను ఆడియన్స్ కి మరింత చేరువ చేస్తుంది. ఇక పాకిస్థాన్ లోని తీవ్రవాదులతో వారిలో ఒకరిగా ఉంటూనే, వారిని తుదముట్టించే తీరు, ఆడియన్స్ లో ఉత్కంఠను పెంచుతుంది.పాకిస్థాన్ లో తీవ్రవాదుల కదలికలు ఎలా ఉంటాయి? వాళ్ల సమావేశాలు ఎలా జరుగుతాయి? భారత్ కి ఏయే వైపుల నుంచి ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని దర్శకుడు చూపించిన విధానం సహజత్వానికి చాలా దగ్గరగా అనిపిస్తుంది. ఇక లొకేషన్స్ విషయంలో తీసుకున్న శ్రద్ధకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. ఎందుకంటే నిజంగానే పాకిస్థాన్ లో తీశారేమో అనే ఒక ఆలోచన రాకుండా ఉండదు. ఈ కథను చాప్టర్లుగా విడదీసి చూపించడం వలన, సామాన్య ప్రేక్షకులకు కూడా అర్థమయ్యేలా చేయగలిగారు.ప్రధానమైన పాత్రలు .. ఆ పాత్రల మధ్య గల సంబంధాలను దర్శకుడు డిజైన్ చేసిన విధానం మెప్పిస్తుంది. నకిలీ కరెన్సీని తగులబెట్టే సీన్ .. వాష్ రూమ్ లో ‘బిందా‘ను చంపే సీన్ .. ఇక్బాల్ ను కలిసే సీన్ .. ఆ నేపథ్యంలో యాక్షన్ లోకి దిగిపోయే సన్నివేశాలను చిత్రీకరించిన విధానం మెప్పిస్తుంది. సందర్భాను సారంగా తెరపై టీవీలో ‘మోదీ‘ కనిపించినప్పుడు .. తీవ్రవాదితో ‘భారత్ మాతాకీ జై‘ అనిపించినప్పుడు,ఆడిటోరియం నుంచి విపరీతమైన రెస్పాన్స్ కనిపిస్తుంది.‘దురంధర్‘ ఫస్టు పార్టుతో పోలిస్తే, సీక్వెల్ లో ఎమోషన్ పాళ్లు తగ్గాయనే చెప్పాలి. యాక్షన్ సన్నివేశాలే ప్రాణంగా నడుస్తుంది. ఫైట్స్ చాలా దారుణంగా అనిపిస్తాయి. కాళ్లు .. చేతులు .. మెడ నరికేయడం. అందరూ చూస్తుండగా సెంటర్లో పబ్లిక్ గా తలకాయను పరపరా కోసేసి విసిరేయడం .. కంట్లోను .. రెండు కాళ్ల మధ్య లోను గన్ పెట్టి షూట్ చేయడం వంటివి చూసి తట్టుకోవడం కష్టంగానే అనిపిస్తుంది.రణ్ వీర్ సింగ్ .. సంజయ్ దత్ .. అర్జున్ రామ్ పాల్ .. మాధవన్ .. రాకేశ్ బేడీ .. ఇలా అందరూ ఎవరి పాత్రలో వారు జీవించారు. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం ఈ సినిమాకి ప్రధానమైన బలంగా నిలిచాయని చెప్పొచ్చు. దాదాపు 4 గంటల నిడివి కలిగిన ఈ సినిమా, ఎడిటింగ్ వైపు నుంచి కూడా మంచి మార్కులను సంపాదించుకుంటుంది. ‘మా యుద్ధం మీ దేశంతో కాదు, మీ దేశంలోని తీవ్రవాదంతో‘ అనే హీరో డైలాగ్ ఈ కథ మొత్తంలో కీలకం. హింసా – రక్తపాతం పాళ్లు మోతాదు మించి కనిపించినప్పటికీ, దేశభక్తితో కూడిన కంటెంట్ యాక్షన్ ప్రియులకు నచ్చుతుందనే చెప్పాలి.

## ఘనంగా పాస్టర్ ప్రవీణ్ పగడాల వర్ధంతి

### నివాళులర్పించిన దళిత సాలిడారిటీ మూమెంట్ కమిటీ సభ్యులు

**జహీరాబాద్ మార్చ్ 24 హైదరాబాద్ పల్స్ న్యూస్ :** ప్రముఖ సంఘ సేవకులు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని దళిత సాలిడారిటీ మూమెంట్ సంగారెడ్డి జిల్లా కమిటీ తరపున జహీరాబాద్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్ ప్రవీణ్ పగడాల తాను నడిపించిన అనాధ శరణాలయం, అనేకులకు ఉద్యోగాలు కల్పించిన పారిశ్రామికవేత్తగా, మానవ హక్కుల కొరకు గట్టిగా పోరాడిన తన సేవలను కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో దళిత సాలిడారిటీ మూమెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయికోటి నరసింహులు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హేమానంద్ కొల్లూర్ సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్ పాస్టర్ సుకుమార్ పాస్టర్ దేవదాస్,డాక్టర్ జాన్ శ్రీకాంత్, ప్రభాకర్, రిపోర్టర్ నవీన్ కుమార్ , పాస్టర్ సుధాకర్, శ్రీను,సన్నీ, మోహన్,కిషోర్, ప్రసాద్, ప్రశాంత్, స్టీఫెన్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. ఏప్రిల్ నుంచి మెగా 158 షూటింగ్!

మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు ఆసక్తికరమైన వార్త. ‘వాల్తేరు వీరయ్య’ వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత చిరంజీవి, డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్ మరోసారి పునరావృతం కానుంది. మెగాస్టార్ కెరీర్‌లో 158వ చిత్రంగా రానున్న ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్ రెండో వారం నుంచి ప్రారంభం కానున్నట్టు తెలుస్తోంది.ఈ నెలాఖరులోగా సినిమాకు సంబంధించిన అధికారిక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలి షెడ్యూల్‌లో చిరంజీవిపై కొన్ని సోలో ఎంట్రీ సన్నివేశాలను, ఆ వెంటనే ఓ మాస్ సాంగ్‌ను చిత్రీకరించాలని దర్శకుడు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ, లోహిత్ భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు.ఇటీవల ‘మన శంకర వరప్రసాద్ గారు’ చిత్రంతో విజయాన్ని అందుకున్న చిరంజీవిని ఈ సినిమాలో పూర్తిస్థాయి మాస్ అవతార్‌లో చూపించనున్నట్టు తెలుస్తోంది. అయితే కేవలం మాస్ అంశాలకే పరిమితం కాకుండా కుటుంబ భావోద్వేగాలకు కూడా పెద్దపీట వేస్తూ బాబీ ఓ ప్రత్యేకమైన కథను సిద్ధం చేశారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవిని సరికొత్తగా ప్రజెంట్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్నారు.గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన ‘వాల్తేరు వీరయ్య’ భారీ విజయం సాధించడంతో ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో, ఇండస్ట్రీలోనూ అంచనాలు రెట్టింపయ్యాయి. మాస్, ఎమోషన్ కలగలిపి రానున్న ఈ చిత్రం మెగాస్టార్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందేమో చూడాలి.

## టొవినో థామస్ ‘పళ్లిచట్టంబి’ తెలుగు టీజర్ విడుదల




మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ ప్రధాన పాత్రలో నటించిన పీరియడ్ యాక్షన్ డ్రామా ‘పళ్లిచట్టంబి’ కి సంబంధించిన తెలుగు టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. వరల్డ్ వైడ్ ఫిలిమ్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.ఇక టీజర్ చూస్తుంటే.. చారిత్రక నేపథ్యంలో సాగే సినిమా అని తెలుస్తుంది. ఇందులో టొవినో థామస్ ఒక మాస్ మరియు పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నారు. 19వ శతాబ్దపు కేరళ సామాజిక పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నారని అర్థమవుతోంది. ‘క్వీన్’, ‘జన గణ మన’ వంటి సెన్సేషనల్ హిట్స్ అందించిన డిజో జోస్ ఆంటోనీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా. కయాడ్‌లోహార్ కథానాయికగా నటిస్తుంది. ‘పళ్లిచట్టంబి’ అంటే ఆ కాలంలో ఒక ప్రాంతానికి రక్షకుడిగా ఉన్న వ్యక్తి అని అర్థం. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ మరియు హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.